# ఘనతనొందుట

## Attaining Glory

**పాఠ్యోద్దేశము** : మహిమ కొరకైన వారి సహజ అవసరత తృప్తిపరచబడకముందు ప్రజలెట్లు ఉన్నతాసనమును పొంది సాంఘికముగా అంగీకరించ బడుదురో చూపించుట.

**లేఖనము** : లూకా 14:7-11.

## ఉపమానము చదువుట కొరకైన చారిత్రక విశ్లేషణ

**స్థలము** : యెరూషలేమునందు లేదా దగ్గరలో, లూకా 13:22

**సందర్భము** : యేసు పరిసయ్యులలో ఒక నాయకుని ఇంటినొద్ద సబ్బాతునందు భోజనము చేయుచుండిన సందర్భము, లూకా 14:1. ఆహ్వానించ బడిన అతిథులు అగ్రపీఠములను ఎంచుకొనుటను ఆయన గమనించెను. ఆయన ఉపమానము ఈ సందర్భమునదై యున్నది.

**సమయము** : యేసు పరిచర్యయందలి చివరి అర్థభాగమైయుండవచ్చును.

**శ్రోతలు** : ధనవంతులైన పరిసయ్యులు మరియు ధర్మశాస్త్రోపదేశకులు, లూకా 14:3.

**లక్ష్యము** : మానవుల యొక్క మహిమనొందు కోరిక మన సహజకోరికల వ్యవస్థయందు సృజింపబడెనని యేసు గుర్తించెను. అందుచేత, మన సహజ కోరికను తృప్తిపరచుకొను రీతిలో ఎట్లు మహిమ నొందు దుమో ఆయన చూపించెను.

**యేసు వేసిన బంధము (hook)** : మన ముందటి పాఠమునందలి సీమోను ఇంటినందు మరియు ఈ పరిసయ్యుని ఇంటినందు గల వాతావరణమునకు మధ్యగల వ్యత్యాసమును దయచేసి గమనింపుము. సీమోను ఇంటి వద్ద విందునందు పరిసయ్యులు యేసును జాగ్రత్తగా గమనించు చుండిరి. అయితే, ఈ సందర్భములో మొదటి నుండి యేసు చొరవ తీసుకొనెను. ఈ పరిసయ్యులు యేసుతో యింత క్రితము యెదుర్కొన్న దెబ్బలను బట్టి తప్పించుకోవలసిన సంగతులను గూర్చి ముందే యెరిగియుండిరి. యోహాను వ్రాసిన సువార్త యేసు వీరి తోను మరియు యెరూషలేము నందలి ప్రముఖులతోను యెదుర్కొన్న సంగతులను ఒక వరుసక్రమములో పెట్టెను. యేసు వీరి కంటే సర్వజ్ఞుడై యుండెను గనుక, ఈ నాయ కుడు మరియు అతని స్నేహితులు నెమ్మదిగా నుండి పోయిరి. యేసు ఆహ్వానించ బడిన అతిథి కాకపోవచ్చును. వచనములు రెండు నుండి ఆరు వరకు చదువుము.

చివరగా, యేసు ఆహ్వానించబడిన అతిథులు అగ్రపీఠములను లాగుకొను సంఘటనను పట్టుకొనెను. అందుకొందరు తమ స్థానములను ఖాళీ చేయవలసినదిగా అప్పటికే అడుగబడి యుండవచ్చును, ఎందుచేతననగా "అత్యంత కీర్తిగడించిన" కొందరు ఆలస్యముగా వచ్చిరి. ఆ సమయమునకే మంచి స్థానములన్నియు నిండిపోయి యున్నవి, "అగ్రస్థానమును లాగుకొన్నవ్యక్తి" వెనుకనున్న స్థానములకు కదులుచూ వుండియుండ వచ్చును.

కొందరు అతిథులు వెనుక స్థానములకు వెళ్ళునట్లు దొరికిపోయిరి మరియు ప్రతిఒక్కరు వాధించు జీవనియమము అమలు కాకపోవుటను బట్టి నిరుత్సాహపడి యుండిరి. "తన్నుతాను హెచ్చించుకొను ప్రతివాడును తగ్గించబడును. తన్నుతాను తగ్గించుకొనువాడు హెచ్చింపబడునని చెప్పెను."

నిర్వచనము: ప్రొటోక్లిషియో (protoklisia) అను గ్రీకుపదము "గౌరవప్రదమైన స్థానము" అని అనువదించబడెను (NASB and NIV) కొన్ని అనువాదములలో "అగ్ర పీఠము" అని అనువధించబడెను (KJV). గ్రీకు పదము రెండు పదముల కలయికయై యుండెను: ప్రొటో (proto) - భోజనమునందు ముఖ్యుల కొరకు వేయు ప్రత్యేకమైన జారబడు కుర్చీ, భోజనపుబల్ల యొద్ద ముఖ్యమైన కుర్చీ. క్లిషియా (klisia) - జార బడుటకు, జతగా భోజనమునొద్ద వేయు ప్రత్యేకమైన కుర్చీ. ఈ నిర్వచనము Vine's Expository Dictionary of Biblical Words నుండి తీసుకొనబడెను.

"ఘనత" అని అత్యంత తరచుగా అనువధించబడిన గ్రీకుపదము టైమే (time). అది మన పాఠ్యాంశమునందు ఉపయోగించబడలేదు. ప్రాథమికముగా టైమే (time) యొక్క అర్థము విలువకట్టు, ప్రతిఫలముగా, వెలచెల్లించు. అందుచేత, ఒకనిని ఘన పరచుట అనగా మనము వారి యొక్క మానవ విలువను గూర్చి ఆలోచించుచున్నాము మరియు ప్రత్యేకించి మనలను గూర్చి మనము ఆలోచించుకొనుచున్నాము. మత్తయి 27:9 నందు ఉపయోగించిన కాలమే(time) గ్రీకుపదమును చూడుము, అక్కడ "విలువ" అని అనువధించబడెను. యోహాను 8:49 నందు, "ఘనత" అని అనువధించ బడెను, అక్కడ ఈ విధముగా చెప్పబడెను, యేసు తండ్రిని ఘనపరచును.

యోహాను 8:50 నందు యేసు ఈలాగు చెప్పెను, "నేను నా మహిమను వెదకుట లేదు." డోక్సా (doxa) అను గ్రీకు పదము మహిమ అని అనువదించబడెను. (అది "డోకియె" (dokeo) అను పదము నుండి ఉద్భవించెను). అది ప్రాథమికముగా ఒక అభిప్రాయమును, అంచనాను ప్రాముఖ్యముగా తెలియజేయుచున్నది మరియు అందుచేత మహిమ ఒక మంచి అభిప్రాయము నుండి వచ్చునదైయున్నది. యోహాను 17:5 చూడుము, యేసుక్రీస్తు ఈ లోకమునకు వచ్చుటకు ముందు కలిగియున్న మహిమను తెలియజేయుటకు ఇక్కడ డోక్సా (doxa) మహిమగా అనువధించబడెను. రోమా 2:7 మరియు 10 నందు, డోక్సా మరియు టైమే (doxa and time)

అను రెండు గ్రీకుపదములు, వరుసగా మహిమ (glory) మరియు ఘనత (honour) అని అనువధించబడెను. అపొస్తలుడైన పౌలు ఇప్పటి క్రైస్తవుల యొక్క లక్ష్యములను గూర్చి (7వ వచనము) మరియు తీర్పునందు మనము పొందు బహుమానమును గూర్చి మాటలాడుచుండెను (10వ వచనము). పదవ వచనము విశ్వాసులైన క్రైస్తవుల యొక్క నిత్యజీవపు వర్ణనైయున్నదని దయచేసి గమనింపుము.

యేసు ఉపమానము యొక్క పదవ వచనము నందు డోక్సా (doxa) “ఘనత కలుగును” అని అనువధించబడెను. (NASB, NIV, KJV). ఈ పాఠ్యభాగములో, హాజరైన ఇతరులు ఉన్నత స్థానముల నుండి కదల్చబడినప్పుడు వారి ద్వారా ఈ వ్యక్తి ఉన్నతముగా దృష్టించబడవచ్చును అనునది దీని అక్షరార్థము. మహిమకు గల మరియొక అర్థము “ఉన్నతముగా దృష్టించుటను కలిగియుండుట.” ఈ రీతిగా మనము ఫొటో తీయించుకొనునప్పుడు మనలను మనము ఫొటోలో బంధించుకొన యత్నింతుము.

## ఉపోద్ఘాతము

చంటిబిడ్డలు తమ తల్లిదండ్రుల దృష్టిని తమవైపు త్రిప్పునట్లు చేయుటకు వేయు తొలి ఎత్తుగడలపట్ల వారు ఆనందభరితులవుదురు. తల్లిదండ్రుల నుండి పిల్లవాడు లేదా చంటి పిల్ల పొందు జాగ్రత్త పట్ల మరింత ఆనందమును పొందును.బిడ్డ దృష్టి కేంద్రీకరించకపోయిన మరియు తదుపరి వచ్చు మహిమను పొందలేకపోయిన తల్లిదండ్రులు తమ బిడ్డ యొక్క ఆరోగ్యమును గూర్చి పట్టించుకొందురు. బిడ్డ ఒక వయస్సు వచ్చు వరకు తమ ఇంటినందు మరియు సమాజమునందు ఘనతనొందు స్థానము అనుభవించును. ఇతరులు దృష్టి కేంద్రీకరించుటకు చప్పట్లు మరియు ఆలింగనము మరియు చుంబనములతో వారు చేయు పనులకు ప్రతిఫలము నొందుదురు. అప్పటినుండి, తల్లిదండ్రులు తమ భయమును బట్టి, ఒక స్థానము నందు అతిగా నుండకూడదని పిల్లలు తమ తల్లిదండ్రులు చెప్పటను వినుట ప్రారంభింతురు. ఒక్కసారిగా, ఇంతకాలము తమను సంతోషపెట్టిన పనులన్నియు, “అల్లరి” పనులుగా కాక చెడ్డగా ఎంచబడును. పిల్లలు తల్లిదండ్రులు వున్నప్పుడు పెద్దలకు సహాయముచేయుటలో గడ్డు కాలమును కలిగి వుందురు.

తల్లిదండ్రులు పిల్లల యొక్క సహజ కోరికైన మహిమ నొందుటను అర్థము చేసుకొనినట్లయిన మనము మరింతగా సహకరింతుము మరియు ఓర్పు గలవారముగా నుందుము. తల్లిదండ్రులు తమ బిడ్డలను, మహిమ పరచు చున్నారు గనుక బిడ్డల యొక్క సహజకోరికను అంతటితో కట్టి పడవేయలేరు. వాస్తవానికి, తల్లిదండ్రులు కూడా అదే కోరికను కలిగియున్నారు. దేవుడు ప్రజలందరిలో పెట్టిన ఈ సహజకోరిక యెంతవరకు తృప్తిపరచబడుతుందను దానిని బట్టి వారియొక్క ఆనందము కొలువబడుతుంది.

మన పాఠ్యాంశము నందలి ఉపమానమునందు మహిమనొందుట కొరకైన మన సహజకోరికను తృప్తిపరచుకొనుట కొరకై యేసు ఒక పరిష్కారమును తెలుపుటను గూర్చి కృషిచేసెను. ఈ చర్చలోనికి మనము వెళ్లుటకు ముందుగా, మహిమనొందుట కొరకైన కోరికను దేవుడు మానవునిలో సృజించెనా, తృప్తిపరచబడవలసిన సహజకోరికయై యున్నదా, లేదా ఇంక మరేదైనను అయివున్నదా అను వాటిని మనము పరిశీలిం చుదము. ఇంకొక మాటలో చెప్పకొనినా, పిల్లలు మహిమ పరచబడకోరుకొనుట దేవుడు సృష్టించిన దానిని బట్టియా లేదా అభద్రతా భావము గల పరిస్థితులలో భయపడ వలెనని వారి తల్లిదండ్రులు చెప్పినదానిని బట్టియైయున్నదా. ప్రకృతి/పోషణ అను ప్రశ్నను గూర్చి మనము మాట్లాడుకొందము. మనము దేవుడు మానవులను సృజించుట కొరకైన సంకల్పమును మరియు ఆయన మనలను నిర్మించిన రీతికి మధ్య గల సంబంధమును పరిశీలించుచున్నాము. క్రింద పేర్కొనబోవునది యేసు ఉపమాన ములను గూర్చి ఈ పుస్తకమునందలి మొదటి భాగము యొక్క మొదటి పాఠము నందున్న ఉపోద్ఘాతము యొక్క ప్రారంభ పేరా నుండి తీసుకొనబడినది.

మానవాళి ఈ లోకమునందు వున్నప్పుడు దేవుని యొక్క కుమారులుగా మరియు కుమార్తెలుగా వుండుటకు మరియు ఆయన బిడ్డలుగా నిత్యత్వమునందు ఆయనను చేరుటకు సృష్టించబడియున్నారు. యెషయా 43:6,7; యెహెజ్కేలు 16:20,21; యోహాను 1:12,13; రోమా 8:28-30; గలతీ 4:4,5; ఎఫెసీ 1:3-6; హెబ్రీ 2:10,11 మరియు ప్రకటన 21:7 దయచేసి చదువుము. యేసు యొక్క స్వభావమును మనము వృద్ధి చేసికొనవలెను మరియు మన తండ్రిగా దేవునికి మహిమను చెల్లించవలెను (కొలొస్స. 1:27). మనము ఈ లోకమునందు జీవించుచున్నప్పుడే తన ప్రజల నుండి ఇటువంటి ఫలమును దేవుడు కోరుచున్నాడు (రోమా 8:18-21). దేవుడు తన లక్ష్యమును సాధించుటకొరకు మానవాళితో ఆది నుండి వివిధ పద్ధతులలో ఓర్పుతో పనిచేయుచున్నాడు (హెబ్రీ. 6:13-20; 1 తిమోతి 1:16). మనలో వున్న ఆయన ఫలము నిత్య మహిమ కొరకైన మన యొక్క ఉన్నతమైన కోరికలను కూడా తృప్తి పరచును (రోమా 2:7,10; 1 కొరింథీ. 2:7; 2 తిమోతి 2:10).

దేవుడు మనము పొందబోవు మహిమను ముందుగా సంకల్పించెను లేదా ముందుగా నిర్ణయించెను. ఆయన ఈ లోకమును సృష్టించుటకు ముందు మన పాపముల యొక్క క్షమాపణను మరియు కుమారులుగా దత్తత స్వీకరించుటనుగూర్చి ఆయన ముందుగా నిర్ణయించెను, 1 కొరింథీ. 2:6-10; ఎఫెసీ. 1:3-6; 1 పేతురు 1:20 చూడుము. మనమందరము గుర్తించు ఇతర సహజకోరికలన్నిటితో పాటుగా, ప్రతివానిలోను మహిమనొందుట కొరకైన సహజ కోరికను దేవుడు పెట్టెనని విశ్వసించుట యుక్తమైయున్నది. ఒక లక్షణము కాలమునకు సంబంధించినది కాక

పోయిన, సార్వత్రికమైయున్న మరియు తనకుతానుగా వున్నట్లయిన, ఈ లక్షణము జాతులలో సహజముగా వచ్చినదని సర్వ సాధారణముగా అంగీకరించబడును. ప్రపంచము నందున్న పిల్లలందరు ముఖ్యమైన స్థానములను కోరుకొందురు మరియు అందు తమకు చప్పట్లు కొట్టవలెనని కోరుకొందురు. వారికి మహిమకావలయును. పెద్దలకు కూడా మహిమ కావలయును, కాని అనేకులు దానిని "విడచిపెట్టిరి." వారు జీవితము కొరకైన తమ ఉత్సుకతను కోల్పోయిరి. దేవుని రాజ్యముయొక్క మంచివార్త (సువార్త) మహిమనొందుట కొరకైన మన సహజ కోరికను తృప్తిపరచునదై యున్నది.

## పాఠము

*పిలువబడినవారు భోజనపంక్తిని అగ్రపీఠములు ఏర్పరచుకొనుట చూచి ఆయన వారితో ఈ ఉపమానములు చెప్పెను. నిన్నెవరైనను పెండ్లివిందుకు పిలిచినప్పుడు అగ్రపీఠము మీద కూర్చుండ వద్దు, ఒకవేళ నీకంటే ఘనుడు అతనిచేత పిలువబడగా నిన్నును అతనిని పిలిచినవాడు వచ్చి - ఇతనికి చోటిమ్మని నీతో చెప్పును, అప్పుడు నీవు సిగ్గుపడి కడపటి చోటున కూర్చుండ సాగుదువు. అయితే నీవు పిలువబడినప్పుడు, నిన్ను పిలచినవాడు వచ్చి -స్నేహితుడా, పైచోటికి పొమ్మని నీతో చెప్పులాగున నీవు పోయి కడపటిచోటున కూర్చుండుము. అప్పుడు నీతో కూడ కూర్చుండు వారందరి యెదుట నీకు ఘనత కలుగును. లూకా 14:7-10.*

పిల్లలు తమ తొలి చేష్టలు చేయునప్పుడు తృప్తిపరచుకొనుటకు ప్రయత్నించు అదే కోరికను పెద్దలు తృప్తిపరచుకొనుటకు ప్రయత్నించుటను యేసు కనుగొనెను. ప్రత్యేకించి గమనింపుము. అగ్రపీఠమును పొందుటకు యత్నించుచున్నందులకు యేసు వారిని ఖండించలేదు. ఆ స్థానమును చేరుకొనుటకు తప్పుడు పద్ధతిని ఉపయోగించు చుండిరని ఆయన చెప్పెను. ఆ స్థానమును సాంఘిక అంగీకారముతో చేరుకొనుటచే మహిమ నొందవలెనన్న తమ కోరికను ఎట్లు తృప్తిపరచు కొనవచ్చునో ఆయన చూపించెను.

ఇక్కడ ప్రశ్న యేమిటనగా, క్రైస్తవులు అగ్రపీఠమును అనగా ఘనతనిచ్చు స్థానమును ఒక లక్ష్యముగా ఆశ కలిగి యుండుట మరియు దానికొరకు ప్రయాస పడుట చేయవచ్చునా? లేదా మరింత కటువుగా ప్రశ్నించుకొనిన, మన కొరకు ఘనతను వెదకుట చెడ్డపని అవుతుందా? సమాధానము కాదు, అది చెడ్డపని కాదు. అది అట్లయిన యెడల, మహిమ నొందుట కొరకైన తమ కోరికను నెరవేర్చుకొనుట యెట్లో చూపించుటకు బదులుగా యేసు పరిసయ్యులను ఖండించి యుండెడివాడు. దేవుడు మానవులను నిర్మించినపుడు, ఆయన మనలను మహిమ మరియు ఘనత అను సహజ కోరిక గలవారిగా నిర్మించెను. మహిమ అను పదము డోక్సా (doxa) అను గ్రీకుపదము నుండి అనువదించబడెను మరియు దాని అర్థము మంచి విధానములో చూడబడుట. దృష్టి వుంచుట. ఘనత అను పదము సాధారణముగా టైమే (time)అను గ్రీకు పదము నుండి అనువదించబడెను మరియు దాని అర్థము విలువకట్టుట. దేవుడు మానవులను నిత్యత్వమునందు కుమారులుగా తన మహిమను పంచు కొనుటకు సృష్టించెను. మనము మహిమను ఆశించు రీతిగనే ఆయన మనలను వుంచెను. మనము విశ్వాసము గల దేవుని కుమారులమయితే, ఈ సహజకోరికపట్ల మనము సంపూర్ణ సంతృప్తిని కలిగియుందుము. దేవుని బిడ్డలు కాకపోయినప్పటికినీ ప్రజలందరు మహిమనొందుట కొరకైన కోరికను కలిగియున్నారు. వారు వేరొక రూపము నందు మహిమను కనుగొన వెదకుచుండిరి. అయితే వారు తృప్తినొందుట కంటేమరింత నిరుత్సాహము నొందుదురు అయినప్పటికీ వారు తృప్తిపరచుకొనుటకు వెదకుటను కొనసాగించుచుందురు. వెదకుటను మానివేసిన ప్రజలు సాధారణముగా దయనీయమైన అనాదలుగా అవుదురు.

ప్రజలు సాంఘిక అంగీకారము మరియు సాధన అను సహజకోరికలతో జన్మించిరని సాధారణముగా అంగీకరించబడును. ఈ కోరికలను యవ్వనస్థులలోఅతను లేదా ఆమె యొక్క అభ్యసన ప్రక్రియలలో పనిచేయు చుండుటనుబట్టి ఈ కోరికలను వారిలో మనము కనుగొందుము. మన ఉపమానము నందున్న ప్రజలు సాంఘిక అంగీకారమును గూర్చి పట్టించుకొనకుండగనే సాధన అను సహజకోరికను తృప్తి పరచుకొన ప్రయత్నించుచుండిరి. అది అసాధ్యమని యేసుచెప్పెను. మన సహచరుల యొక్క సాంఘిక అంగీకారము లేకుండ అగ్రస్థానమును పొందుట మహిమకొరకైన మన దాహార్తిని తృప్తిపరచదు. మనము అగ్రపీఠమును లేదా ఘనతనొందు స్థానమును సాధించినప్పుడు, మనము సేవచేయు ప్రజలు దాని యందు మనకు విలువనియ్య వలెను మరియు అంగీకరించవలెను. అట్లు కాకపోతే, మనకు ఘనత (టైమే, time) వుండదు. మన స్థానమునందు ఘనతను పొందకపోయిన మహిమ నొందుట (డోక్సా)(doxa) కొరకైన మన కోరిక తృప్తిపరచబడదు. ఈ సూత్రమునే యేసు బోధించెను.

*తన్నుతాను హెచ్చించుకొను ప్రతివాడును తగ్గింపబడును తన్నుతాను తగ్గించు కొనువాడు హెచ్చింపబడునని చెప్పెను. లూకా 14:11*

అనుకూలమైన మాటయేదనగా, "తన్నుతాను తగ్గించుకొనువాడు హెచ్చింప బడును." ఘనతనొందుట కొరకైన మన సహజకోరికను, తృప్తిపరచుట కొరకైన మార్గము యేమైయున్నదనగా మనము ఇతరులకు మరింత ఎక్కువ సేవచేయుట కొరకు మనము మరింత శక్తిమంతులము కావలెనని ప్రజలు కోరుకొనుటైయున్నది. అప్పుడు మనము మరింతగా సేవచేయుదుము. ఘనతనొందు స్థానములు ఇతరులపై అధి కారమును కలిగియుండును. హృదయములో ఇతరులు మనమీద ఎక్కువ మక్కువ కలిగియున్నప్పుడు వారికి మరింత చేయుటకై వారు మనకు అధికారమును ఇయ్య వలెనని ఉద్దేశింతురు.

ఒకవ్యక్తి కేవలము ఉన్నతస్థానము నందే మక్కువ కలిగి యుండవచ్చును. ఆ ఉన్నతస్థానము

అందించవలసిన సేవను వారు ఇతరులపట్ల చెయ్యకపోవచ్చును. మనము సేవచేయుట కాకుండ, ఇతరత్రా పద్ధతులచే ఉన్నత స్థానమును పొందగలిగి నట్లయితే, లేదా నియమించబడినట్లయితే, అది ఆనందము లేని విజయముగా వుండును. మనము ఉన్నతస్థానమును శక్తిచే లేదా యుక్తిచే చేరుకొన వచ్చును కాని తృప్తినొందుటకు మనలను మనము తగ్గించుకొని ఇతరులకు సేవ చేయవలెను. మనము సేవచేయు ప్రజలు మనము ఆ స్థానమునందుండుట విలువగలదని మనలను అంగీకరించినప్పుడు, మనలను తృప్తిపరచు ఘనతను పొందుదుము.

మనము ప్రజలకు సేవచేయుచున్నప్పటికి, ఉన్నతస్థానమునందు మనలను ప్రజలు అంగీకరించకపోవుట సాధ్యపడును. ఇది ప్రజలతోవున్న సమస్య. దేవుని కుమారుడు ఇతరుల యొక్క కృతజ్ఞతలేని లక్షణములతో నీరుగారి పోడు. మనకు నిత్యత్వమునందు మహిమవున్నదని మనము యెరుగుదుము. కేవలము మహిమ కొరకైన తమ కోరికను తృప్తిపరచుకొనుటకు ఈ లోకమునందలి ప్రజలపై ఆధారపడు వారికి అది మరింత భంగపరచునదైయున్నది.

మనలో సృజించిన ప్రతి కోరికను తృప్తిపరచుకొను కార్యక్రమమును మనకు అందించిన దేవునికి కృతజ్ఞతలు! అట్లు కాకపోయినట్లయితే అది అత్యంత క్రూరమైనదై యుండెడిది. భూమిపైనున్న ప్రతివ్యక్తి దేవుని కుమారులుగా, కుమార్తెలుగా వుండుటచే ఇప్పుడు ఉన్నతస్థానమును పొందునట్లు దేవుడు అనుగ్రహించెను. (2 కొరింథి 6:18). దేవుని యొక్క నీతికి దాసులుగా మనలను మనము లోబరచుకొనుటచే ఇట్లు హెచ్చింప బడిన ఉన్నతస్థానమును మనము సంపాదించగలము (రోమా 6:19). భూమిపైమన జీవితములను జీవించు చుండగా ఈ రీతిగా మనము ఇతరులకు సేవచేయుదము. కొన్నిసార్లు వారు అట్టిసేవను గుర్తింతురు మరియు వారికి మరింత సేవచేయునట్లు మనకు ఉన్నతస్థానమును అందింతురు. సాధన అను మన సహజకోరికను ఇది తృప్తిపరచును. మన సహజ కోరికలను తృప్తిపరచు దేనినైనను మరియు ఎవరినైనను మనము ప్రేమింతుము. అందుచేత, మనము ఘనతనిచ్చు స్థానమును మనకు ఇచ్చిన వారిని ప్రేమింతుము మరియు వారికి మరింతగా సేవచేతుము. దేవుడు మన మహిమ యొక్క నిరీక్షణ కొరకై ఈ క్రింది వాగ్దానము చేసెను.

> *మనము దేవుని పిల్లలమని ఆత్మతానే మన ఆత్మతో కూడా సాక్ష్యమిచ్చుచున్నాడు. మనము పిల్లలమైతే వారసులము, అనగా దేవుని వారసులము, క్రీస్తుతో కూడ మహిమ పొందుటకు ఆయనతో శ్రమపడినయెడల, క్రీస్తు తోడి వారసులము. రోమా 8:16,17.*

## చర్చకొరకైన ప్రశ్నలు

1. మన పాఠ్యాంశమునందలి ఉపమానమునందు యేసు పరిష్కరించుచున్న సమస్య యేమైయున్నది?
2. ఎట్లు తల్లిదండ్రులు తమ పిల్లలతో కొన్నిసార్లు అసౌకర్యముగా నుందురు?
3. ఎట్లు యౌవ్వనస్తుడు యేసు ఉపమానమునందున్న ప్రజలతో పోల్చబడెను?
4. మహిమనొందుటను ఆశించుట తప్పుకాదని మనము ఎట్లు తెలిసి కొందుము?
5. దేవునితో కుమారత్వమును కనుగొనలేని వ్యక్తి యొక్క సంధిగ్దపరిస్థితి యేమై యున్నది?
6. మనము ఘనత మరియు మహిమను తృప్తిపరచుటకు సంబంధించిన రెండు సహజకోరికలను పేర్కొనుము?
7. మహిమ నొందుటను తృప్తిపరచుకొనుటకు తప్పక వుండవలసిన రెండు సంగతులను పేర్కొనుము?
8. ఘనతనొందుట కొరకైన యేసు యొక్క బోధను లక్ష్యపెట్టని వారిని ప్రజలు ఎట్లు తక్కువజేతురు?
9. ఈ ఉపమానము నందు తప్పు చేయుచున్న వారు ఎవరైయున్నారు?
10. ఎందుకు దేవుని కుమారుడు ఇతరులకు సేవచేయుటయందు ఎన్నడు నిరుత్సాహ పడడు?
11. ఎందుకు ఈ లోకమునందున్న ప్రజలు మహిమనొందుట కొరకైన తమ ప్రయత్నంలో తరచుగా నిరుత్సాహపడుదురు?
12. దేవుడు మానవాళికి ఘనత నొందుటకు ఒక మార్గమును అనుగ్రహించక పోయిన ట్లయితే ఎందుకు అది క్రూరమైనదై యుండెడిది?